క్లుప్తంగా

కళానాయకుల కవాతులో పాల్గొనాలి

సిరిసిల్లటౌన్: లక్ష డప్పులు..వెయ్యి గొంతులతో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకు సంబంధించిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించి మాట్లాడారు. 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండాతో మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని, వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలు సహకరించాలన్నారు. ఈనెల 27 నుంచి జనవరి 27 వరకు లక్ష డప్పులు-వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. జిల్లా పరిధిలోని మాదిగలు, మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, నాయకులు గజ్జెల అశోక్ మాదిగ, రాష్ట్ర కో ఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, గుండా థామస్, భిక్షపతి, ప్రజా కళాకారులు, తదితరులు పాల్గొన్నారు

6న ఓటరు తుది జాబితా

వేములవాడఅర్బన్: వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయపార్టీల నేతలతో కలిసి వేములవాడఅర్బన్ తహసీల్ ఆఫీస్‌లో గురువారం ఆర్డీవో ఎస్.రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. పట్టభద్రులు, టీచర్స్ ఓటరు తుదిజాబితాను ఈనెల 30న ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 6న స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు జాబితాను వెల్లడించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు నరేందర్, రాము, హన్మాండ్లు, సీహెచ్.రామస్వామిగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ రజిత, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు. .

రూ. వెయ్యి కోట్ల అభివృద్ధి ఎక్కడ ?

కోనరావుపేట: ఏడాది పాలనలో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు ఎక్కడ ఖర్చుపెట్టారో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వెంకట్రావుపేట-బావుసాయిపేట, నిజామాబాద్-మామిడిపల్లి, వెంకట్రావుపేట-కొండాపూర్, కొండాపూర్-నిమ్మపల్లి ప్రధాన రోడ్డుపై వాగుపై రూ.52 కోట్లు చల్మెడ లక్ష్మీనర్సింహారావు మంజూరు చేయిస్తే కాంగ్రెస్ నాయకులు వాటిని రద్దు చేయించారన్నారు. కార్యక్రమంలో సెస్‌వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్, మాజీ సర్పంచులు మంతెన సంతోష్, గోపు పర్శయ్య, సంతోష్, నాయకులు సంతోష్, మల్లేశం, మహేశ్, ఆరె మహేందర్, రమణారెడ్డి, జీవన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌కు బస్సు ప్రారంభం



వేములవాడరూరల్: మండలంలోని నూకలమర్రిలో కరీంనగర్‌కు వెళ్లే బస్సును రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ప్రారంభించారు. నూకలమర్రి నుంచి నమిలిగుండుపల్లె, వట్టెంల మీదుగా కరీంనగర్ డిపోకు చెందిన బస్సును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ పాలకుర్తి పర్శరాములు, బీసీసెల్ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు ప్రవీణ్, లింగయ్య పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్లక్రైం: సిరిసిల్ల పట్టణ పరిధిలోని అసైన్డ్ భూమిని ఆక్రమించారన్న ఆరోపణలతో ఇద్దరు బీఆర్ఎస్ నేతలను సిరిసిల్ల టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అసైన్డ్ భూముల వ్యవహారం రోజురోజుకు ×అగ్గిరాజుకుంటోందనే చర్చ సాగుతోంది. మున్సిపల్ పరిధిలోని కీలక స్థానంలో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని వివరాలు రాబడుతున్నట్లు సమాచారం. అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై కేసుల నమోదుకు పోలీసులు సిద్ధమవుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారన్న ప్రచారం కావడంతో ఈ విషయమై పోలీసుల వివరణ కోసం సంప్రదించగా ఎవరూ సమాధానం ఇవ్వలేదు. గురువారం మధ్యాహ్నం నుంచి ఇద్దరు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వివరాలను బహిర్గతం చేయకపోవడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఉద్దేశపూర్వకంగానే కేసు నమోదులో పోలీసులు జాప్యం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మంచుపూట ప్రయాణాలు ప్రమాదకరం

- పొగమంచుతో ఎక్కువ ప్రమాదాలు
- వంశీధర్, ఎంవీఐ, రాజన్న సిరిసిల్ల





సిరిసిల్లటౌన్: ఇది చలికాలం.. వాతావరణంలో విపరీతమైన పొగ మంచు కురుస్తోంది. ప్రధాన రహదారులను కమ్మేస్తోంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫాగ్ లైట్లు వాడితేనే 25 మీటర్ల వరకు స్పష్టంగా చూడొచ్చు. నాలుగు చక్రాల వాహనాలు ఒకే లైటుతో ప్రయాణిస్తే ఎదురుగా వచ్చే వారు ద్విచక్ర వాహనం అనుకొని, పక్కనుంచే వెళ్లి అవకాశం ఉంది. రెండు హెడ్‌లైట్లు డిప్ చేస్తూ ప్రయాణించాలి. మూలమలుపుల వద్ద అతివేగం పనికి రాదు. వాహనాలను ఓవర్‌టేక్ చేయడంతో ఎదురుగా వచ్చేవి కనిపించవు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి వెనుక లైట్లు వెలిగేలా చూసుకోవాలి. పొగమంచులో కాంతి పరావర్తనం చెంది ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవు. వాహనానికి ముందు, వెనుక రేడియం స్టిక్కర్లు అతికించాలి. రహదారిని కనిపించేలా వాహన వేగం ఉండాలి. ఇతర వాహనదారులు తమను గమనించేలా హజార్డ్ లైట్ వాడాలి. లోబీమ్ ఫాగ్ లైట్లు ఉండేలా చూడాలి. నేషనల్ హైవే, శివారు రహదారులపై వాహనాల మధ్య కచ్చితంగా దూరం పాటించాలి.

మంచు కురిసేటప్పుడు ఎలక్ట్రానిక్స్ ఉపయోగించొద్దు

- ఎస్.కే. జాఫర్, ఆకర్ష్ మొబైల్స్ టెక్నీషియన్, సిరిసిల్ల





సిరిసిల్లటౌన్: ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయినప్పుడు కంప్యూటర్లు, మొబైళ్లు, బ్యాటరీ, ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్లలో ఉండే మెటల్ కాంట్రాక్టు ప్రభావితం అవుతాయి. ఎలక్ట్రానిక్స్ వస్తువుల లోపల ఉండే చిప్‌లు మైనస్ టెంపరేచర్లో గట్టిపడి పనితనం మందగిస్తుంది. బయటి దేశాలతో పోల్చితే ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాల్లోని చలితీవ్రత చాలా తక్కువగా ఉంటుందని చెప్పొచ్చు. దీంతో ఎలక్ట్రానిక్స్ వస్తువులపై అంతగా ప్రభావం ఉండదు. అలాగని మంచు కురిసే సమయంలో బయటి ప్రదేశాల్లో ల్యాప్‌టాప్, మొబైళ్లను వాడితే తెలియకుండానే మంచు లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. నీటి తడితో విడిభాగాలు పూర్తిగా పాడవుతాయి. మంచు పరిసర ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువుల వినియోగం తగ్గించడం మంచిది. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు కంప్యూటర్లు, మొబైళ్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగ సమయంలో జాగ్రత్తలు పాటించాలి. సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ ఎలాంటి ప్రభావం ఉండదు. కీప్యాడ్ మొబైళ్లు కొంత బిగుసుకుపోయే అవకాశం ఉంటుంది. ఇప్పుడంతా స్మార్ట్ ప్రపంచం మొబైల్ బాగా వేడి అయినప్పుడు స్విచ్ఛాఫ్ చేయడం మంచిది.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



చందుర్తి : మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు



ఇల్లంతకుంట: ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు

చందుర్తి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం సమ్మె నోటీసును ఇన్‌చార్జి ఎంపీడీవో బండి ప్రదీప్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు వేతనాలను పెంచాలని, పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలు అమలు చేయాలన్నారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు మామిడి నరేశ్, ఉపాధ్యక్షుడు వాసం కిరణ్ కుమార్, కోశాధికారి కొమ్ము చరణ్, సభ్యులు లక్కె బాబు, మేడికాల వినోద్, బి.లక్ష్మీ, ఎం.దేవయ్య, ఎస్.వజ్రవ్వ, దేవవ్వ, మెరుగు దేవ్వ, మంద రాజవ్వ, తర్రె దేవవ్వ, గుడిసే మధు , మంద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్తున్న నాయకుల అరెస్టును, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల గ్రామ పంచాయతీల కార్మికులు రెండో రోజు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: చలో హైదరాబాద్‌లో భాగంగా జీపీ కార్మికులు హైదరాబాద్‌కు తరలివెళ్తుండగా పోలీసులు అక్రమ అరెస్టు సరికాదని అమానుషమని సీఐటీయూ గౌరవాధ్యక్షుడు రేసు రాజయ్య, మండల అధ్యక్షులు నారాయణపురం నర్సయ్య అన్నారు. అరెస్ట్‌ను నిరసిస్తూ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో జోగం రాజుకు వినతిపత్రం అందించారు. ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, విజయ్‌కుమార్, ప్రభాకర్, గోవర్ధన్, నర్సవ్వ, తదితరులున్నారు.

ఫోర్ వే పనులను ప్రారంభించాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట : సిద్దిపేట జిల్లాలోని కిష్టాపూర్ నుంచి ఇల్లంతకుంట వరకు గతంలో ఫోర్ వే రోడ్డు పనులకోసం రూ.82కోట్లు మంజూరుచేశారని, రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. గురవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంల ఆయన మాట్లాడారు. ఫోర్ వే రోడ్డు పనుల కోసం రోడ్డుకిరువైపులా ఉన్న రైతులకు నష్టపరిహారం ఇచ్చేందుకుగాను సర్వే చేయాలని, ఉత్తర్వులు వచ్చినా పనులు చేయడం లేదన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే మండలంలోని వెంకట్రావుపల్లి, ఇల్లంతకుంట, చింతలకుంటపల్లి, గొల్లపల్లి, రేపాక, తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈ నెలాఖరు వరకు రోడ్డు పనులు ప్రారంభించకుంటే అనుబంధ గ్రామాల ప్రజలతో పాదయాత్ర చేపడతామని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు కేవీఎస్ రెడ్డి, వడియాల సత్యనారాయణ, కార్తీక్, రెడ్డి ముత్తారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోకు ఫిర్యాదు

చందుర్తి: మండలంలోని మూడపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మంచినీటి బోరుబావి పైపులైన్‌ను ధ్వంసం చేసి అక్రమంగా ఓ రైతు నీటిని వినియోగిస్తున్నాడని గురువారం ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు తెలిపారు. ఈ విషయమై ఇన్‌చార్జి ఎంపీడీవోను వివరణ కోరగా గతంలోనే అక్రమంగా బోరుబావిని వినియోగిస్తున్నారని తెలిసి విద్యుత్ కనెక్షన్ తొలగించామని, ఇప్పుడు మళ్లీ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నూతన కార్యవర్గం

తంగళ్లపల్లి: మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం సీనియర్ పాత్రికేయుడు సామల గట్టు, వెంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధక్షుడిగా పూర్మాని రాంలింగారెడ్డి, అధ్యక్షుడిగా మోర శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా దుబ్బాక రాజు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి రాజశేఖర్, కోశాధికారిగా గదగోని సాగర్, సహాయ కార్యదర్శిగా గ్యాదనవేని మధు, సాంస్కృతిక కార్యదర్శిగా రెడ్డిమల్ల దేవరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు జలగం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికురాలి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న వసంత

సిరిసిల్లక్రైం: సిరిసిల్ల మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ కార్మికురాలిగా పనిచేస్తున్న తాటకర్ల వసంత ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకుల వివరాల ప్రకారం.. మున్సిపల్ కార్మికురాలిగా పనిచేస్తున్న కార్మికురాలి వద్ద ఓ జవాన్ ఇష్టారీతిగా వ్యవహరించినట్లు, పని ఒత్తిడితో ఇబ్బందులు గురిచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గురువారం పనికి వెళ్లగా అక్కడ వాగ్వాదం జరిగడంతో ఇంటికి వచ్చిన వసంత జ్వరం గోళీలు పదివరకు వేసుకుంది. దీనితో అపస్మారక స్థితికి వెళ్లడంతో కుటుంబీకులు, చికిత్స కోసం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్య యత్నానికి గల కారణాలను ఎస్సై వనిత ఆసుపత్రిలో వసంత నుంచి వివరాలు సేకరించారు.

సంక్షిప్త వార్తలు

● పంచాయతీ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గంభీరావుపేట: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిపై అంబేడ్కర్ సేవారత్న, జాతీయ అవార్డు గ్రహీత మంగళి చంద్రమౌళి గురువారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న 25 మంది సఫాయి సిబ్బందికి దుస్తులు, సబ్బులు, చేతిగోడుగులు ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఆగస్టులో సిబ్బంది డ్రెస్‌ల కొనుగోలు కోసం పంచాయతీ జీరో అకౌంట్ నుంచి రూ.1.93లక్షలు డ్రా చేశారని, సగం దుస్తులు కొనుగోలు చేసి జీపీలో నిల్వ చేశారని తెలిపారు. అధికారుల పనితీరు బాగోలేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

● ట్రాక్టర్ యజమానుల నిరసన

వేములవాడరూరల్: ఇసుక అనుమతుల్లో రెవెన్యూ శాఖ అధికారులు పక్షపాతి ధోరణి వహిస్తున్నారని ట్రాక్టర్ యజమానులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. మండలంలోని మల్లారం గ్రామం నుంచి ఇసుక అనుమతులు ఇచ్చిన అధికారులు కొందరికి మాత్రం రోజూ టోకెన్‌లు ఇచ్చి మరికొందరిపై పక్షపాతం వహిస్తున్నారని ఆరోపించారు. డీడీలు చెల్లించి కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తమకు అనుమతులు ఇవ్వకుండా ఇతరులకు మాత్రం అనుమతులు ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. నిరసన తెలిపిన వారిలో మల్లేశం, రాజు, నర్సయ్య, మధు, కోళ్ల రాజు, రమేశ్, అంజి, ఊరడి నర్సయ్య, రాము, రాజేశంలు ఉన్నారు. ఈ విషయమై తహసీల్దార్ సుజాతను వివరణ కోరగా అందరికి సమానంగా అనుమతులు ఇస్తున్నామని, రశీద్ బుక్‌లు లేకపోవడంతో ఆలస్యం జరిగిందన్నారు.

● చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌కు చెందిన దొమ్మాటి నర్సయ్య(45) అనే దినసరి కూలీ కుటుంబ కలహాల కారణంగా ఉరివేసుకోగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ నెల 10న ఇంట్లో ఉరివేసుకున్న నర్సయ్యను కుటుంబ సభ్యులు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడు. నర్సయ్య మద్యానికి బానిసై పనులు చేయకుండా తిరుగుతుండేవాడు. మృతుడికి భార్య పద్మ ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

ఎర్ర నర్సపల్లిలో యువకుడు..

ఇల్లంతకుంట: మండలంలోని ఎర్ర నర్సపల్లి గ్రామానికి చెందిన రెడ్డవేని ప్రశాంత్ (24) నాలుగేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి తండ్రి రెడ్డవేని రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సాక్షి విలేకరికి పరామర్శ



మల్లికార్జున్‌ను పరామర్శిస్తున్న చీటి నర్సింగరావు

సిరిసిల్లటౌన్: సాక్షి దినపత్రిక ఆర్సీ ఇన్‌చార్జి మల్లికార్జున్ తల్లి ఊరడి రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ నేత నేతలు మాట్ల మధు, వలకొండ వేణుగోపాల్ రావు యూత్ నాయకులు సామల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

సిరిసిల్లటౌన్: విద్యా సంస్థల సమయంలో అదనపు బస్సులు నడిపించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవీందర్ గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. విద్యార్థులు సాయంత్రం వేళలో గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూస్తూ ఇబ్బంది పడుతున్నారన్నారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్, అనిల్ గౌడ్, తడిగోపుల వినయ్, సామల శ్రీకాంత్, శ్రీనివాస్, దేవరాజు. తదితరులున్నారు.

టీబీ రహిత గ్రామాలుగా మార్చడమే లక్ష్యం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం నిక్షయ్ శివార్ టీబీ కార్యక్రమం నిర్వహించారు. 2025 వరకు ప్రతి గ్రామం టీబీ రహిత గ్రామంగా మారాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గ్రామస్తులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. 112 మందికి పరీక్షలు నిర్వహించి 70 మంది నుంచి శాంపిల్స్ సేకరించారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి అభినయ్, సీహెచ్‌వో రమేశ్, సూపర్‌వైజర్లు అమరావతి, సీతా మహాలక్ష్మీ, రాజమణి, నాగరాజు, మహిపాల్, ఏఎన్ఎంలు జ్యోతి, ప్రమీల, విజయ, రాణి, రాజేశ్వరి, భారతి, ఆశా కార్యకర్తలు భారతి, అరుణ, రాణి పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ రామారావు

బోయినపల్లి: బూర్గుపల్లిలో పంటల నమోదు ప్రక్రియను వేములవాడ ఏడీఏ రామారావు గురువారం పరిశీలించారు. గ్రామంలో 15 సర్వే నంబర్లలో వేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చవద్దని అవగాహన కల్పించారు. వరి కొయ్యలు కాలిస్తే అనేక ప్రమాదాలు సంభవించడంతో పాటు, ఆస్తి,ప్రాణ నష్టాలు జరుగుతాయని తెలిపారు. ఎంఏవో కే. ప్రణీత ఆధ్వర్యంలో దేశాయిపల్లి, మాన్వాడ గ్రామాల్లో పంటల నమోదు పరిశీలించారు. ఏఈఓలు జీ.శ్రీదేవి, రవళి, అనూష ఉన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

చందుర్తి : మండలంలోని మాల మహానాడు నాయకులను పోలీసులు గురువారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్నారన్న సమాచారం మేరకు మాల మహానాడు నాయకులు బత్తుల కమలాకర్, నీరటి శ్రీనివాస్, హసినిపర్తి ఏసు కుమార్, స్వామిలను అదుపులోకి తీసుకుని, మధ్యాహ్నం వదిలిపెట్టారు.

ఇల్లంతకుంట :చలో అసెంబ్లీకి తరలివెళ్తున్న మండల మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మాల మహానాడు అధ్యక్షుడు రామస్వామి, మండల అంబేడ్కర్ సంఘం (మాల మహానాడు) అధ్యక్షుడు మామిడి సంజీవ్, అనంతారం మాజీ ఎంపీటీసీ బట్టి చంద్రమౌళిని పోలీసులు అదుపులోకి తీసుకొని వదిలిపెట్టారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో బొల్గం రాధాకృష్ణ ఇంటి సమీపంలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. కూలేందుకు సిద్ధంగా ఉందని, వెంటనే అక్కడినుంచి తొలగించి రోడ్డు పక్కన మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని పలుసార్లు కాలనీవాసులు సెస్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించి రోడ్డుకు పక్కన కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
పృథ్వీధర్‌గౌడ్, సెస్ ఏఈ, ఎల్లారెడ్డిపేట: ఫోన్ నంబర్: 944 081 4081

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యా, క్రీడాభివృద్ధికి కృషి



వేములవాడ : మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

వేములవాడ: పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, యువతకు ఉపాధి మార్గాలు, విద్యా, క్రీడాభివృద్ధికి కృషిచేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో యూత్‌తో కలిసి గురువారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం దువ్వాస్ బంకెట్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2 లక్షల పైచిలుకు ఓటర్లు ఉండగా, కేవలం లక్ష పైచిలుకు మాత్రమే ఓటింగ్ జరిగిందన్నారు. ఈసారి 80 శాతానికి పైగా ఓటింగ్ అయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యువతరానికి ఉపాధి మార్గాలు చూపుతాననీ, ఇప్పటికే కరీంనగర్‌లో డీఎడ్ ఉచితంగా శిక్షణ అందిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్మా నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు, యువతరం, రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇస్తే శాసన మండలిలో పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో నరేందర్‌రెడ్డికి మద్దతుగా బైక్‌ర్యాలీ నిర్వహించా రు. మొదట అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం స్థానికులు ఆ యనను సన్మానించారు. బైక్ ర్యాలీలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన పట్టభద్రులుపాల్గొన్నారు.

కళ్లకు గంతలతో నిరసన

గంభీరావుపేట: డా. బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహ వద్ద కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. అనంతరం అమిత్‌షాపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు, దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ దళిత సంఘాల నాయకులు దోసల ఉపేంద్ర, మల్యాల రాజవీర్, స్వామి, రమేశ్, దోసల శంకర్, రఘు, నరేశ్, సుదర్శన్, రవి, నర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని మండల అంబేడ్కర్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అంబేడ్కర్ సంఘ నాయకులు పసుల వెంకటి, పట్నం మహేందర్, బెజ్జంకి శీను, కుంటాల రామచంద్రం, మచ్చ ప్రభాకర్, బట్టి క్రాంతి, చంద్రం, తదితరులున్నారు.

ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ



తంగళ్లపల్లి: మండలంలోని పలు ఫెర్టిలైజర్ షాపులను గురువారం జిల్లా వ్యవసాయాధికారిణి (డీఏవో) అఫ్జల్ బేగం తనిఖీ చేశారు. యాసంగి పంటకాలానికి సరిపడేలా నత్రజని, భాస్వరం, పోటాషియం సంబంధిత ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మండల వ్యవసాయాధికారి సంజీవ్, ఏఈవోలు కరుణాకర్, సంతోష్, గౌతమి పాల్గొన్నారు.

మురుగుకాలువలు శుభ్రం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో మురుగుకాలువలను గురువారం పంచాయతీ అధికారులు శుభ్రం చేశారు. సాక్షి దినపత్రికలో ×పేరుకుపోయిన మురుగుకాలువలు॥ అనే శీర్షికతో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించారు.

నియామకం

వేములవాడ అర్బన్: వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా బొజ్జ కనుకయ్యను నియమించి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, కళాకారులు విభాగం జిల్లా అధ్యక్షుడు దేవయ్య, శంకరయ్య, తదితరులు ఉన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు దారుణం

ఎల్లారెడ్డిపేట: లోక్‌సభలో అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు దారుణమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహెబ్ అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో గురువారం విలేకరులతో మాట్లాడారు.